Reg No M 3152

# జమీన్ రైతు

ప్రతి శుక్రవారము ప్రకటింపబడును

సంపుటం 4 ౬
సంచిక 13.

నెల్లూరు - 31-5-35 - శుక్రవారము

సం॥చందా 4-0-0

## గ్రామాభివృద్ధి—దొరతనమువారి దృక్పథము.

అందరూవచ్చు యొడబెట్టిన నక్కతోక నెండబెట్టుట.

—(0)—

భరత వర్షము దారిద్ర్యమునకు నిలయమైనదని నేడని లోకానికి బాగా తెలిసిపోయింది. బ్రిటీషురాజ్యము ఇండియాలో నెలకొల్పుటకు పూర్వమిచట బంగారు పండుచుండెననియు చరిత్రలు ఘోషించుచున్నవి అందుచేత ఈ దొరతనము విధానం దేశలాభమునకే మాత్రము సహాయకారి కాలేదని ఎంతటి రాజనీతివేత్తలెటుల పూతపూసిన పలుకులు పలికినను—నిర్వివాదాంశముగా స్థాపింపబడినది. దీనికంతటికి గ్రామజీవనము నాశనము అగుటయే ముఖ్యకారణమని రాజకీయ వేత్తలు ఆర్థిక పండితులు అంగీకరించుచు నేయున్నారు.

మహాత్మా గాంధీగారు గ్రామదారిద్ర్య నిర్మూలనముగాకున్న. భరతవర్షమునకు గత్యంతరములేదని, దీర్ఘదృష్టిని ప్రసరింపజేసి, దేశీయుల దృష్టిని పల్లెలకు త్రిప్పుచున్నారు. గ్రామాభివృద్ధికి రాజకీయవాసనల నవసరమలని విదితము చేయుచూ, గ్రామోద్ధరణ సంఘములను నెలకొల్పసాగినారు. రాజకీయ దూరమైన యీ ఉద్యమము సర్వజనాంగీకారమై, పక్షభేదములేక, ప్రోత్సహింపబడు చున్నది. ఈయుద్యమము ముఖ్యముగ రైతాంగమునకు సంబంధించినది. నిరుద్యోగ వాసులైన పల్లెటూళ్లవాసులు ఋణదేవతకు బలిగాక, బాగుపడవలయునని వారిచేతులనుండి జారిపోయిన వృత్తులన్నియును పునరుజ్జీవన మగుటయే మార్గమని గ్రహింపబడినది.

ఈ సందర్భమున దొరతనమువారు తమ దృక్పథమును స్పష్టపరుపక తప్పదయ్యెను కొంతకాలము మహాత్ముని మార్గమునుబహుసూక్ష్మముగ గమనించుచూ, వలసినంత నిరుత్సాహమును గల్గించుచుండిరి. తుదకు తాము గ్రామపునర్నిర్మాణమునకు సుముఖులమేనని అంగీకరింపక తప్పదయ్యెను. ఊరక మాటలతో పోవునా, మహాత్మునితో పందెము? మహాత్ముడు సంకల్పసిద్ధుడు. తలంచినపని సాఫల్యమగువరకు నిద్రించువాడుగాడు. ఇదిమనకేగాక, వారితో పోటీకిపడిన దొరతనమువారికి తెలియును. పునర్నిర్మాణమునకుమహాత్మునకు కార్యక్రమణికను యోచించి, చక్కని మార్గమును త్రొక్కి, తరువాత, ప్రచురము గావించెను. నాశనమయిన సకల గ్రామవృత్తుల నుజ్జీవింపచేయుటయేకదా వీరిఆదర్శము. కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, సాలె, చాకలి, మంగలి, తుదకు వడ్లు దంచుటలోటి సమస్త వృత్తులును పునరుద్ధరించుటయందలి రహస్యమును దొరతనమువారు గ్రహింపక పోయిరా? ఈ క్రమణిక సంపూర్ణస్వరూపమును వహించినపుడు ప్రతిగ్రామమును సర్వవస్తు సంపూర్ణమైన యొకదివ్యనిలయమై హిరణ్యగర్భ తప్పక కాగలదు. ఊరిగుండి నుండి ఒక కాసైనను బైటికి కదలవలసిన అవసరముండ జాలదు. ఆర్థికదాస్యము గ్రామమునువదలి, లక్ష్మీనిలయమయినచో, ఎవరిబొవుటా ఎచట నెగిన, వెవరికి వలయును? ఇదియేగ్రామ మయమయిన భారతమాతయొక్క వాంఛ?

దొరతనమువారి సందర్భమున జనసామాన్యము యొక్క ఆదరణమును బడయుటకు పందెమొగ్గుట శుభసూచకమే కాగలదు. గాని తుదకుసంచీలోని పిల్లి వెలువడి దని తెలిసిపోయినది. అఖిల భారతవర్ష గ్రామ పునర్నిర్మాణమునకు అం॥ భా॥ దొరతనమువారు కోటిరూప్యములను వెచ్చించిరి ఇందు మద్రాసు దొరతనమునకు 15 లక్షలు ప్రసాదించిరి. ప్రతిజిల్లాకును షుమారు 17 వేలు పంచిపెట్టెదరట. ధనమును పంచిపెట్టుటయం దెవ్వరును చింతింప నవసరములేదు. గ్రామాభివృద్ధియందు దొరతనమువారి కెంత మాత్రము సానుభూతికలదో, వారికార్యక్రమణిక తెలుపగలదు. గ్రామఆరోగ్యము, నీటిసప్లయి, రోడ్ల అభివృద్ధి సూచింపబడి స్థానిక సంఘముల సిఫారసులు గోరబడినవి. ఈసూచనలవలన దొరతనమువారి పోకడలు చక్కగ గ్రాహ్యము గాగలవు, పైసూచింపబడిన హంశములు క్రొత్తవిగావు స్థానికప్రభుత్వములు పైహంశములను ఇంతకు పూర్వమునుండియే నిర్వహించుచున్నవి. ఒకవేళ పైహంశములపైన మరింతద్రవ్యమును ఖర్చుపెట్టిన గ్రామములు ఏవిధమున బాగుపడునో? రైతుఋణములు తగ్గగలవా? క్రొత్త వృత్తులు కలుగ గలవా? నిరాదరణచేత నాశనమగుచుండు వివిధవృత్తులును బాగుపడునా? గ్రామజీవనమూలాధారభారతీయులకు గ్రామములపై ప్రేమ అభివృద్ధినొంద గలదా ?

దొరతనమువారు తమ కార్యక్రమణికయందు పైహంశములనెటుల చేర్చ సాహసింపగలరు? ఏహంశమును ప్రోత్సహించినను తమ సామ్రాజ్య ప్రణాళికకు భంగమురాక తప్పదు. ఒక రాట్నపు రుదరణతో ఇంగ్లండు ఆర్థికపాలనమునకు చలనము గల్గించినది. ఇక సమస్తవస్తు నిర్మాణమునకు ఒకవంక మహాత్మునను, ఒకవంక కాంగ్రెసు మహాసభయు మరొకవంక దొరతనమును పూనుకొనినచో, ఏలసిన దేమి కలదు. దొరతనమువారి గ్రామపునర్నిర్మాణ కార్యక్రమం అటుంట సూచింపబడు హంశములమీద నాధారపడినచో, నిరుపాన ఉద్యమ ప్రచారము ఎంతమాత్రము, దేశమునకు లాభకరమయ్యెనో, అంతే కాగలదు అన్నిదేశములందు తమఘనతను పొగడుకొనుటకును, కాంగ్రెసువారిని తూలనాడుటకును అక్కరకు రాగలదు గాని, యీకార్యక్రమము లాభకరముగాక, బూడిదయందు పోయబడిన పన్నీరుకాగలదని దొరతనమువారు గ్రహింతురుగాక కష్టార్జితమగు రైతుబిడ్డకాసులు సద్వినియోగము చేతురుగాక.

నెల్లూరు మండలమున దొరతనమువారు గ్రామపునర్నిర్మాణమునకు కుతూహలము గన్పరచుచో, నేటికిని నశియుగు ప్రచారము లేకున్నను చావకబ్రతికి యున్నయో వృత్తులుగలవు. గాజులు చేయుట తాటిచిప్పలు చేయుట, కొయ్యపనులు మంగలకత్తులు, రకాలవారిచెప్పులు, చదావులు చేయుటయందు నెల్లూరు మండలము ప్రసిద్ధిగాంచినది. వెంకటగిరి గ్రామములలో ముతక కాగితములు తయారుచేయుచున్నారు. ప్రతిగ్రామమునందును గల రాట్నములు, మగ్గములు, ఒబ్లుదంపుడు, సామాన్యవృత్తులు. వడ్రంగము, కమ్మరి, వృత్తులింకను గలవు.

దొరతనమువారిలాటివృత్తులను ప్రోత్సాహపరచి, వానివిలువను లోకమునకు వెల్లడిచేయవలసిన ధర్మమైయున్నది. వీటికన్న మైకావ్యాపారమును దొరతనమువారు శ్రద్ధ తీసుకొనవలయును. ఈ మైకారహస్యమును మండలీయులకు తెలిసికొనుటకు అవకాశములు తక్కువ. ఈవస్తువు ఎందుకు వినియోగింపబడు చున్నదో ఎవరికిని తెలియదు. పైమార్గము మహాత్ముని గ్రామోద్ధరణమునకు అనుకూలమైనది. దొరతనమువారు నిజముగ గ్రామములను వికసింపచేయ వలయునని గ్రామస్వాతంత్ర్య సకలప్రయత్నములను నిష్కల్మష హృదయముతో గావింతురుగాక?

—



DENNIS KING and THELMA TODD in "THE DEVIL'S BROTHER"

## రాబోవు తెలుగులో మాట్లాడేగొప్ప ఫిలింలు

1. హరిశ్చంద్ర:—అద్దంకి, పులిపాటి, కన్నాంబ.
2. సతీ అనసూయ:—దాసరి కోటిరత్నం

**2—6—35 మొదలు 4 రోజులు మాత్రమే**

### ది న్యూటాకీ పిక్చర్ పాలస్, నెల్లూరు.

(ముగ్గురిలోలుకు క్రొత్త హాలులో)

నవ్వుపుట్ట నవ్వుగల్గించు ఇంగ్లీషులో మాట్లాడే మెట్రో గోల్డ్విన్ మేయర్సువారి గొప్పటాకీ

## ❀ చిట్టితమ్ముడు ❀

డబల్ ఆర్. సి. ఏ. మిషన్లపై ప్రదర్శింపబడును.

"లారల్" శనగల శీతయ్య: "హార్డీ" పెసల పేరయ్య — వీరిద్దరి నటనచూచిన కడుపు చెక్కలగునటుల నవ్వకలుగును.

యిటువంటి గొప్ప ఫిలిములను ప్రదర్శించుటకు యిదే మొదటి తరుణము.

తర్వాలో:- "సతీ సక్కుబాయి" తెలుగులో మాట్లాడేఫిలిం

శివయోగి:—వైతా గోపాలంగారు.

కృష్ణుడు:— జొన్నవిత్తుల శేషగిరిరావుగారు,

విశ్వనాథభట్టు:—జొన్నవిత్తుల సత్యనారాయణగారు,

మొదలుగాగల గొప్ప నటకులతో అలంకరింపబడినది.

**7-6-35 మొదలు "గృహలక్ష్మి" "శ్రీకృష్ణ లీలలు"**

టి. బాబురావు, మేనేజరు.

యస్. అహమ్మద్ ఖాన్, ప్రొప్రైటరు.



OLIVER HARDY and STAN LAUREL in "THE DEVIL'S BROTHER"

---

నెల్లూరు.

## మునిసిపల్ ముచ్చట్లు

(ఒక విలేఖరి)

సుబేదారుపేట కొత్తసంతపందిర్లు జూబిలి స్మారకంగా నిర్మించి ఖాన్‌బహదూరుగారు ఓపనింగ్ జరిపారు, కాని లైసెన్‌రాయి పర్మిషన్ లేకుండా ఈ కట్టడపుగూడదన్నారు ప్రభుత్వం.

§ § §

ఆనం శేషారెడ్డిగారికి జోలెదు అద్దెయిచ్చేట్టు వారితో ఒడంబడికచేసుకొని పందిళ్లునిర్మించారు రెండు వందలు ఖర్చుపెట్టి. తిరుగా అక్కడ ఊడబెరికి పరిక్క పరిశుభ్రస్థలంలో వేస్తారట! ఊడబెరికిన వందల తిరుగా వేయుట రెండువందలు, కంట్రాక్టుదారులు సభ్యుల ఇలా కావాలేగా! సొమ్ము సొమ్ములో కలుస్తుంది.

• • •

దక్షిణపు మార్కెటువద్ద డైన్సుకోర్డు ప్రక్కస్థలం మునిసిపాల్టివారికి మస్టర్ రూముకు కావాలంటె ప్రభుత్వంవారు యిచ్చారట. దాన్నిఅక్కడ మానులుఇల్లు గట్టుకోవడానికి 16 తేది మీటింగులో ప్యాసుచేశారట. ప్రభుత్వసొత్తు దానం చేయడానికి వీరెవరు?

* * *

ఎలక్ట్రిక్ లైట్లు [illegible] రాత్రింబగలు వెలుగుతున్నాయి. [illegible] గారు ఉదారంలో [illegible] నష్టంయిచేసినా [illegible]

చారి అండ్ చారి టైంనిర్ణయించమంటారు, మునిసిపాల్టివారిలో కొందరు సాయంత్రం 9 నుండి 11 వరకు తిరుగావేళ్ళుచ 4 నుండి 6 వరకు అంటారు కానికొన్ని రోడ్లుకల్లె టైమునుబట్టి నిర్ణయించాలె. అందులో రైల్వేఫీడరురోడ్డు దొంగపోడుండేది. కాబట్టి యోచించి టైంఫిక్సుచేయండి.

§ § §

కొన్నివీధుల్లోనైన యలెక్ట్రిక్ తీగలువేయ కూడదని లైసెన్సులోఉంది. మూలస్థానేశ్వరుడు రథంపోవువీథిలో వైరింగులు వేయకూడదు. కాని పవర్ అండ్ లైటువారు వేశారు మొన్న శివరాత్రిరేయవాళ్ళు తీగలు ఊడతీసి తర్వాత వేశారు. కాని పర్మిషన్‌కు మున్సిపాలిటీకి పిటిషన్ రాగావారు పర్మిషన్ యివ్వడంలేదు కంటు లు ఊడబెరకమన్నారు. కాని పైవారివద్ద మున్సిపాల్టి వారితీర్మానానికి వ్యతిరేకంగా ఉత్తరువు తెచ్చుకొన్నారు. మొత్తంమీద ఈ పరస్పరవిరుద్ధ పద్ధతులు, రూల్సులు, మినహాయింపులు. దీన్నిబట్టి చారి అండ్ చారి వారికుండే బలుపుబడి తెలుస్తుంది.

• • •

## అత్తివరము

గడ్డిపోసలకు యీ తాలూకాలో చావు గానేయుంది. ఆస్తికుంటే అప్పయినా పుడుతుంది గాని గొడ్లకు గడ్డిస్తేవాడేడీ?

యీ నెల 6 తేది మడకల దామాషాహీ ప్రకారం [illegible] గడ్డివనాలుకోసి ఎక్కువ [illegible] పశువులను అడ్డగించి గడ్డివనాలుచే లాను. ము॥ సు॥ రెడ్డిగారి మాదిరి కష్టం గట్టి వాడుకలేని మా మనసులకు ఇది సంతోషజనకమే అయినా పేదరైతులకు పరిశ్రాంతేగద ఈ గడ్డిపోచల పోకడ. ఈగడ్డి వనాలుచేయనిది ఒక్క పుత్తేటి రెడ్డిగారివద్ద మాత్రమే! ఇట్టి నిర్బంధ వనాళ్లకు లైసెన్సు పొందారు కాబోలు మా తహసీలుదారుగారు.

—గ్రామరైతు.

## రాజుపాళెం రైతులసభ.

(మా ప్రత్యేకవిలేఖరి.)

కోవూరుఫిర్కా రైతులసభ 26 తేది ఉదయం 10 గం॥కు కొడవలూరు రాజుపాలెంలో సమావేశంకాబడింది. చుట్టుప్రక్కలనుండి రైతులుపలువురు విచ్చేసిరి. పూని సుందరరామిరెడ్డిగారి ప్రార్థనతో సభోపక్రమం కాబడింది. ఆహ్వానసంఘాధ్యక్షులు [illegible] రామిరెడ్డిగారి 20 పేజీల ఉపన్యాసవిస్తారం [illegible]గా ఉండి వినువుయ్యేటలేదు. అధ్యక్షులు [illegible] రాఘవాచార్యులుగారి [illegible]. మధ్యాహ్నం 1 గంట [illegible] 6 [illegible] తర్వాత [illegible]. మొత్తం తీర్మానాలు 21 ప్యాసయ్యాయి. [illegible] ప్రెసిడెంటు రామచంద్రారెడ్డిగారి [illegible] కౌల్ [illegible] తీర్మానం [illegible] ఏకగ్రీవంగా ప్యాసైంది. యీ అధ్యక్షుడు ఇంగ్లీషులోను, వాళ్ల ప్రెసిడెంట్లు మాదిరి ఏ తీర్మానం తోసివేయక పోవటంవుతున్నాయేమో! యీ తీర్మానం అన్నిచోట్ల కలిచెటుతూ రైతుంకాన్ని ఉడికించి వేస్తుంటే శ్రీరామచంద్రారెడ్డిగారు నోయట్పి రెండు ముక్కలు సమాధానం చెప్పిగాని, తనస్వంతవేళతో రెండుముక్కలు ప్రతికలకు సమాధానమ్రాపిగాని, రైతుంకాన్ని ఎందుకుకృప్తిపరచకూడదని ప్రతిచోట కలవరం కలుగుతూనేఉంది. ఇంకుప్రాను, వాళ్లప్రెసిడెంట్లు ఆతీర్మానాన్ని చర్చరానీయక అణచిపెట్టకుండా ఉంటేరెడ్డిగారి సమాధానంఆసభల్లో కోరుతుండును. ఒకమాటు వారి సమాధానవస్తే యీప్రశ్న ఆగిపోయిఉండేదని యీనాటికను ధవాన్నిబట్టి తెలుస్తున్నది. [illegible] రైతులకు సమాధానమిచ్చి [illegible] అంటారు. [illegible] ఆవేశాలు [illegible] రైతులు [illegible] ఆవేశాలలో [illegible] కాలవశాత్తు [illegible] [illegible] రైతులు [illegible] రైతులు [illegible] 6 గం॥కు [illegible] సమాప్తమైంది.

---

# శ్రీ మదాంధ్ర విద్యా పీఠగోష్ఠి, బెజవాడ.

## శ్రీ గోపాలకృష్ణ జయంతి.

సప్తవర్షములక్రితము శ్రీ ఆంధ్రరత్న, దుగ్గిరాల గోపాలకృష్ణుడు తన భౌతిక శరీరమును విడనాడినను వారిచే స్థాపింపబడిన శ్రీమదాంధ్ర విద్యాపీఠగోష్ఠి వారి జీవిత సంగ్రామమును, వారి ఆదర్శాశయముల వికసీకరించు 'గోష్ఠి' మాస పత్రికలను ప్రచురించియు, వారి యాశ్రమ వాసమైన చీరాల రామనగరునందు ప్రతి సంవత్సరమును వారిస్మారకచిహ్నముగా జయంత్యుత్సవమును జరిపియు వారిపాదముల చిరస్మరణీయము చేయు ప్రయత్నించు చుండుట యాంధ్ర సోదరులకు తెల్లముగను విశదమే. వీరస్మరణ జయంత్యుత్సవము శ్రీమాన్ యస్. శ్రీనివాస అయ్యంగారు, శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రి గారు, శ్రీ కళాప్రపూర్ణ కా. నాగేశ్వరరావు పంతులుగారు, దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారు, నడింపల్లి వెంకట లక్ష్మీనృసింహారావు పంతులుగార్ల యధ్యక్షతన క్రమముగా నైదువర్షములును నిర్వహింపబడినవని తెలుపుటకు బహు మోదావహము. కాని నిరుటి సంవత్సరమున మాత్రము ధనాభావమున కార్యక్రమము కొంతవరకు సంక్షేపమునొందె. కార్యక్రమము, రసికశిఖామణియగు శ్రీగోపాల కృష్ణునికి ప్రియతరమగు భజన హరికథాది కాలక్షేపములు, సంకీర్తన, అతిథిసత్కారము, శ్రీవారి యాదర్శముల తెలుపు భాషణములు, వ్యాసములు వగైరాల పఠనము; ఇదియే నాటిదినచర్య. ఇక నీ సంవత్సరపు జయంతి జూన్ 6-వ తేదీన జరుగవలసి యున్నది. ఈసంవత్సరమున శ్రీ శ్రీ శ్రీ ఆచార్య రాధాకృష్ణునివంటి పెద్దల యాశీస్సు లపేక్షింపబడుచున్నవి. ఈసంవత్సరమునకూడ శ్రీజయంతి నిర్విఘ్నముగా నెరవేరగలదని మా యాశయము.

కాన యాంధ్రసోదరు లందరును, నందు ముఖ్యముగా గుంటూరు మండలవాసులును, చీరాల పేరాల వాసులును బాధ్యులవలెనే తమ చేయూత నొసగి శ్రీగోపాలకృష్ణుని స్మరణ చిహ్నమగు జయంతిని జయప్రదముగా జరుపవలసినదిగా మా విన్నపము. ఇక వ్యయమన్ననో, లక్షలుగాదు, వేలుగాదు, అయిదు వందలు మాత్రమే. ఆంధ్రసోదరులకే మొత్త మొక గొప్పయా!

తమకట్నములను వసూలుపరచుటకు కమ్మీషను పుస్తకములను బుచ్చుకొని మా గోష్ఠిసభ్యులు తమ గ్రామములకు రానున్నారు. వ్యవధి యెక్కువలేదు. కనుక తా మందరు నభిమాన మించి యీ సంవత్సరపు టుత్సవముకూడ నిర్విఘ్నముగా జరుప చేయుదు మన్నాము. దూరస్థులగు నభిమానులు తమతమ కట్నములను నాపేర 'గోష్ఠి' కార్యాలయమున కంపిన నా కందగలవు.

ఇదియుగాక తా మందరును, దమతమ గ్రామములయందు రామనగరునందువలెనే నీ శ్రీగోపాల కృష్ణుని జయంతి జరుపవలసిన దనియుకూడ మా విన్నపము.

మాస, పక్ష, వార, దైనికాది పత్రికాధిపతు లందరును గూడ నీ జయంతికి విరివిగా ప్రచురణ నొసగి మా కుపాహాయ్యము జేయ మా విజ్ఞాపన.

సత్యనారాయణపురము, బెజవాడ
యువ వైశాఖ బ 11 లు.

ఇట్లు,
పువ్విడి దల వెంకట సుబ్బారావు,
ఉపాధ్యక్షుడు

జొన్నలగడ్డ సత్యనారాయణ,
నిర్వాహకుడు.

## సాలూరు.

### రా॥ సా॥ బాలాజీరావునాయుడుగారిని కొట్టుట.

సాలూరు సంస్థానము దివాను రా॥ సా॥ శ్రీ బాలాజీరావునాయుడుగారు కోటలోనుండివచ్చుచుండగా దేవిడీదగ్గర ఎవరో వారిని బలమగుదెబ్బ తలమీదకొట్టిపారిపోయిరి. నాయుడుగారు వెంటనే స్మృతితప్పి పడిపోయిరి. వారితోవచ్చుచున్న వారికుమారుడు మొదలైనవారు ఉపచారములు చేసిరి. తరువాత శ్రీనాయుడుగారు తాలూకా మేజస్ట్రీటు కోర్టులో వారినిహత్యచేయు సంకల్పముతో శ్రీసాలూరు మహారాజ కుమారరాజాగారును, లోగడ తాలూకాబోర్డు అధ్యక్షులుగా ఉండిన శంకరవంశం సూర్యనారాయణ దేవుగారును, ఇప్పటి యూనియను చైర్మెను బ్రజసుందర భంజదేవుగారును కొట్టించిరని మరియిద్దరిని కూడచేర్చి కేసు దాఖలుచేసిరి.

మేజస్ట్రీటుగారు కేసు విచారణచేసి కేసుయిజావు కానందున కొట్టివేసిరి. ఈ పరిస్థితులవలన తాలూకా అంతటను సంచలనము కలిగినదని తెలియుచున్నది.

## కలెక్టర్ల సమావేశము.

ఉదకమండలమున 25 తేదిలో కలెక్టర్ల సమావేశము సమాప్తమయినది. జరిగిన ఉద్యోగుల ప్రమోషన్ విషయమై సర్వీస్ కమిషన్‌తో ఆలోచింపవలెనా లేదా అను సమస్యగూర్చి వీరు చర్చించిరి. హరిజనులకు ఇండ్లస్థలముల నిచ్చుటను గూర్చి కూడ సభవారు చర్చించిరి. గవర్నరు కలెక్టర్లకు కృతజ్ఞతను వెల్లడించిరి.

## ఇంద్రియసంజీవినీవటి

స్త్రీవాంఛ లేనివారికి, యౌవనముపోయినవారికి, శుక్లనష్టము మొదలగు వ్యాధులచే వీర్యము పల్చనైనవారికి, స్త్రీల, కుసుమవ్యాధులకు వర ప్రసాదము వంటిది. పథ్యములేదు. అద్భుతమైన గుణమునిచ్చును
50 మాత్రల సీసా 1 కి రు 1-8-0.

## గ్రహణి మాత్రలు

రక్త, జిగట, అతిసార, బాలగ్రహ, కలరా మొదలగు సమస్త విరేచనములకు అమోఘముగా పనిచేయును. ఒక మాత్రకే గుణము కనపించును.
25 మాత్రల సీసా 1 కి రు 0-6-0.
క్యేటలాగు ఉచితము—ఏజెంట్లు కావలెను.

నల్లి వెంకటరెడ్డి
ఇంద్రియ సంజీవి డిపో, యేలేటిపాడు,
పెనుగొండపోష్టు, పశ్చిమ గోదావరిజిల్లా.




## స్టౌ బీడి




ఒకసారి పీల్చి పొగాకుయందలి సువాసన గమనింపుడు.

## నేషనల్ ఇండియన్ లైఫ్ యిన్సూరెన్సు కంపెనీ, (లిమిటెడ్)

### సిన్హా ప్రభువుగారి ప్రశంస.

లండను,
5 సెప్టెంబరు 1934

ది మేనేజింగు ఏజెంట్లు,
నేషనల్ ఇండియన్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెని (లిమిటెడ్.)
12 డల్హౌసీ స్క్వేర్, కలకత్తా.

అయ్యా,

నా స్వంత జీవిత భీమా పాలసీ నెం 6249 యల్. బి పూర్తికాగానే, వాగ్దానము చేయబడిన మొత్తము అతి త్వరితముగా కలకత్తా నేషనల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్ వారిచే తీర్మానింపబడినదని తెలుపుటకు మిగుల సంతోషముగా నున్నది. ముఖ్య కాగితములను వారికి పంపినవెంటనే రు 10,000 లు చెక్కు నాకు చేరినది. నా పాలసీ అమలులోనున్న కాలములో కంపెనీవారు నాయెడల కనబరచిన మర్యాదను నేను చాలా మెచ్చుకొనుచున్నానని తెల్పుటకు నాకు సంతసముగ నున్నది.

ఇట్లు,
(సం) సిన్హా ఆఫ్ రాయిపూర్

విచారణలకు:—

హెడ్ ఆఫీసు,
వెంకటగిరిస్ట్రీటు,
బెజవాడ.
1011 సుల్తాను బజారు, హైదరాబాదు.

యం. రామారావు,
ఆర్గనైజరు,
అస్త్రిలోట బ్రాంచి, నెల్లూరు
టి. వి. రాఘవయ్య,
సెక్రటరి.

మద్రాసు రాజధాని (స్థానిక సంస్థానములుచేరి)
334, తంబుచెట్టివీధి, పోస్టుబాక్సు నెం 130, మద్రాసు

